

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

బాలానగర్: అనాథలు, అభాగ్యులను ఆదుకోవడంలోనే జీవితానికి సార్థకత లభించటంతో పాటు సంతృప్తి లభిస్తుందని ధరిత్రి ఫౌండేషన్ సీనియర్ సభ్యుడు ప్రవీణ్ పేర్కొన్నారు. మంగళవారం అనాథాశ్రమ విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, నిత్యావసరాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. 14 సంవత్సరాల క్రితం కొంతమంది మిత్రులు కలిసి ధరిత్రి ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా అనాథాశ్రమ విద్యార్థులకు విద్యనందించడంతో పాటు ఉచిత వసతి కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నరసింహ, ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్, రామచందర్, తదితరులు పాల్గొన్నారు.



నిరసనగా తొక్కుతాను రిక్షాను

తొమ్మిదో రోజుకు చేరిన ఆశావర్కర్ల నిరవధిక సమ్మె

బాలానగర్: నర్సాపూర్ చౌరస్తాలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట 9రోజులుగా ఆశావర్కర్లు నిరవధిక సమ్మె చేస్తున్నారు. తమ సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో మంగళవారం ఆశావర్కర్లు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. రిక్షా తొక్కుతూ నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తమకు కనీస వేతనం రూ.18వేలతో పాటు పీఎఫ్, హెల్త్ కార్డులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రమాదబీమా రూ.5లక్షలు, ఆశాలకు ఏఎస్ఎంలుగా అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఎలక్ట్రికల్ వెహికల్స్ ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు సౌభాగ్యమ్మ, అనిత, సబియా, జీనా మౌనిక, డి. అనిత, సిద్ధిఖా, ఎం. మౌనిక, స్వాతి, ఎస్. విజయలక్ష్మి, సరళ, కనకదుర్గ, ప్రవంతి, వై. వినోద, సుమలత, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు కంటి పరీక్షలు

మోతీనగర్: జ్ఞానేంద్రియాల్లో నేత్రాలు అతి ముఖ్యమైనవని వాటిని శుభ్రంగా ఉంచుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ బంజారాహిల్స్ శాఖ అధ్యక్షుడు కేల వెంకటరావు పేర్కొన్నారు. మంగళవారం రాణాప్రతాప్ నగర్‌లోని గీతాంజలి పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, యూనిఫామ్, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ, నాయకులు సత్యం గంగపుత్ర, రోణంకి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

యూజీడీ పనులు ప్రారంభం

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానందనగర్‌లోని రోడ్డు నం.6, 8లలో మంగళవారం కార్పొరేటర్ సబిహా బేగం యూజీడీ పనులను ప్రారంభించారు. త్వరలో సీసీ రోడ్డు వేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు మూర్తి, మొగులయ్య, రోణంకి జగన్నాథం, మస్తాన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కమ్మరి శ్రీనివాస్, అంకమ్మరావు, రోశయ్య, రాము యాదవ్, కవిత, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం



కళ్లద్దాలను అందజేస్తున్న సంస్థ చైర్మన్ భిక్షపతి యాదవ్

ఆల్విన్‌కాలనీ: వెంకటేశ్వరనగర్‌లోని పీజేఆర్ కమిటీహాల్‌లో మంగళవారం సందయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు ఉచిత కంటి పరీక్షలు చేశారు. అనంతరం సంస్థ చైర్మన్ ఎం.భిక్షపతియాదవ్ అవసరమైన వారికి కళ్లద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విద్యాకల్పన, నర్సింగ్ రావు, అశోక్, గోపాల్‌రావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి మనోజ్, డివిజన్ సెక్రటరీ జితేందర్, దయాకర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు మార్ల శ్రీను, బొట్టు శ్రీను, మహిళా మోర్చా నాయకులు సంధ్య, శృతి గౌడ్, మమత, శాలిని, బస్తీ వాసులు పాల్గొన్నారు.


నాణ్యతా ప్రమాణాలతో వీడీసీసీ పనులు



వీడీసీసీ రోడ్డును పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి

బాలానగర్: బాలానగర్ డివిజన్ రాజు కాలనీ మసీదు వీధిలో ఇటీవల చేపట్టిన వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేశామని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఏఈ రషీద్, వర్కు ఇన్‌స్పెక్టర్ రాములతో కలిసి ఆయన రోడ్డును పర్యవేక్షించారు. ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలో పూర్తి చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ ఖాజా, శ్రీనివాస్ ముదిరాజ్, బాలకృష్ణాచారి, ఎండీ ఇర్ఫాన్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుడికి జీతం ఇప్పించిన కార్మిక నాయకుడు



కార్మికుడికి రావాల్సిన జీతాన్ని ఇప్పిస్తున్న కార్మిక నాయకుడు రవిసింగ్

మూసాపేట: కూకట్‌పల్లి కాలనీలోని హౌసింగ్ బోర్డు ప్రాంతంలో రుద్ర కార్పొరేట్ సర్వీసెస్‌లో సురేష్ అనే కార్మికుడు ఫిబ్రవరి నెలలో పనిచేశాడు. అనివార్య కారణాల వల్ల మానేయడంతో కార్మికుడికి ఒక నెల జీతం ఇవ్వకపోవడంతో పలుమార్లు అడిగి విసుగు చెందిన కార్మికుడు తమ స్నేహితుడి ద్వారా బీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర కార్మిక నాయకుడు రవిసింగ్ వద్దకు తీసుకువెళ్లి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించాడు. వెంటనే స్పందించిన ఆయన హుటాహుటిన బయలుదేరి సంస్థ యాజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రావాల్సిన ఒక నెల జీతాన్ని ఇప్పించాడు. వెంటనే కార్మికుడు రవిసింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాసాచారి, మనోజ్ కుమార్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి బతుకమ్మ చీరల పంపిణీ



- 18 ఏళ్ల పైబడి అర్హత కలిగిన మహిళలందరికీ చీరలు
- గోదాములకు చేరిన బతుకమ్మ చీరలు 3.45 లక్షలు
- మేడ్చల్ జిల్లాకు అవసరమైన చీరలు 4.40 లక్షలు

సాక్షి, మేడ్చల్ జిల్లా: రానున్న సద్దుల బతుకమ్మ పండగను పురస్కరించుకుని 18 ఏళ్లు నిండిన అర్హత కలిగిన మహిళలందరికీ బతుకమ్మ చీరలను ఈ నెల 4 నుంచి పంపిణీ చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో 4.40 లక్షల మంది మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. రామంతాపూర్, గాజులరామారం, శామీర్‌పేటలోని గోదాములకు 3.45 లక్షల చీరలు ఇప్పటికే వచ్చి చేరాయి. అవసరమైన మిగతా బతుకమ్మ చీరలు నాలుగైదు రోజుల్లో వస్తాయని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. జిల్లాలో పురపాలక సంఘాలు, మండలాలు, గ్రామాలు, జీహెచ్ఎంసీ పరిధిలోని మున్సిపల్ సర్కిళ్ల వారీగా బతుకమ్మ చీరల పంపిణీకి కసరత్తు చేస్తున్న అధికార యంత్రాంగం పంపిణీ కేంద్రాల వద్ద మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నీ వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణలోని సిరిసిల్ల తదితర ప్రాంతాల నుంచి బతుకమ్మ చీరలను తెప్పిస్తున్నారు. చీరల పంపిణీకి సంబంధించి నోడల్ అధికారులతో పాటు ప్రత్యేక అధికారులను యంత్రాంగం నియమించింది. చీరల పంపిణీ కేంద్రాల వద్ద షామియానాలు, తాగునీరు వంటి ప్రాథమిక సౌకర్యాలను కల్పిస్తున్నారు.

పంపిణీ ఇలా..

జిల్లాలో మేడ్చల్, ఘట్‌కేసర్, పోచారం, నాగారం, దమ్మాయిగూడ, తూముకుంట, గుండ్లపోచంపల్లి, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలతో పాటు జవహర్‌నగర్, బోడుప్పల్, పీర్జాదిగూడ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేస్తారు. అలాగే, 61 గ్రామ పంచాయతీల పరిధిలో కూడా బతుకమ్మ చీరల పంపిణీకి అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది.

జీహెచ్ఎంసీ పరిధిలో..

కుత్బుల్లాపూర్, గాజులరామారం, కూకట్‌పల్లి, మల్కాజిగిరి, అల్వాల్, ఉప్పల్, కాప్రా, మూసాపేట మున్సిల్ సర్కిల్ పరిధిలో బతుకమ్మ చీరలను అర్హత కలిగిన మహిళలకు పంపిణీ చేస్తారు.

ఆ మాల్‌కు వచ్చేవారు ప్రజారవాణా వాడండి

కేపీహెచ్‌బీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నర్సింహారావు



భాగ్యనగర్‌కాలనీ: జేఎన్‌టీయూ సమీపంలో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన లులు మాల్ పార్కింగ్ కెపాసిటి మొత్తం 1600 వాహనాలు మాత్రమేనని కేపీహెచ్‌బీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నర్సింహారావు పేర్కొన్నారు. ఈ మాల్‌కు వచ్చే ప్రతి ఒక్కరూ తమ సొంత వాహనంలో రావటంతో తగినంత పార్కింగ్ స్థలం లేకపోవంతో వాహనదారులు తమ వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేసి వెళ్తున్నారని తెలిపారు.

◆ దీంతో ఆ మాల్ పరిసరాల్లో ట్రాఫిక్ జామ్ అవుతోందన్నారు. దీంతో అంబులెన్స్‌లు వెళ్లడానికి సైడ్ ఇవ్వలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. ప్రతి రోజు 10 నుంచి 15 వేల వాహనాలు ఇక్కడికి వస్తున్నట్లుగా తెలుస్తోందన్నారు. జేఎన్‌టీయూకు రోడ్డు మార్గంలో ఐటీ ఉద్యోగులు, స్కూల్, కళాశాలలకు వెళ్లే వారితోనే ఈ రూట్‌లో ట్రాఫిక్ ఉంటుందన్నారు.

◆ లులు మాల్‌కు వచ్చే ప్రజలు ప్రజా రవాణ వ్యవస్థ అయిన మెట్రో, ఆర్టీసీ బస్సులను ఉపయోగించుకుంటే ట్రాఫిక్ జామ్‌ను తగ్గించిన వాళ్లవుతారని అన్నారు. దీంతో సాధారణ ప్రజలు, కళాశాలలు, ఉద్యోగాలకు వెళ్లే వారికి ఇబ్బందులు తప్పుతాయని తెలిపారు. మాల్‌కు వచ్చే వారు దీనిని దృష్టిలో పెట్టుకుని సహకరించాలని కోరారు.

ప్రొ.సెంథిల్‌కుమార్‌కు ఫెలోషిప్

రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ సీనియర్ ప్రొఫెసర్‌కు జేసీ బోస్ ఫెలో ఆఫ్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బోర్డు (2023)ను పొందారు. హెచ్‌సీయూ సీనియర్ ప్రొఫెసర్ సెంథిల్ కుమార్ ఫిష్ మాలిక్యులర్ ఎండోక్రినాలజీ, రీప్రొడక్టివ్ బయాలజీ పరిశోధనా విభాగంలో అత్యుత్తమ పనితీరుకు గుర్తింపుగా ఫెలోషిప్ లభించింది.

కూచిపూడి నృత్యప్రదర్శన

మాదాపూర్: శిల్పారామంలో నిర్వహిస్తున్న గుజరాత్ మేళా సందర్శకులను ఆకట్టుకుంటుంది.సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మంగళవారం కిరణ్మయారి కళా నిలయం గురువు దేశరాజు కిరణ్మయి శిష్యబృందం కూచిపూడి నృత్యప్రదర్శన అలరించింది. కళాకారులు తన్మయి, సంహృత, రజని, లిఖిత, సహస్ర, జాహ్నవి, సాత్విక, నిశిత పాల్గొన్నారు.

ట్యాబ్స్, ల్యాప్‌టాప్స్ అందజేత

మాదాపూర్: సినీ గాయని స్మిత ఫౌండర్‌గా వ్యవహరిస్తున్న అలయ్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంగళవారం ట్యాబ్స్, ల్యాప్‌టాప్‌లను ఉచితంగా అందజేశారు. మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అతిథులుగా సినీ హీరోలు నాని, అడవిశేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా 400 మంది విద్యార్థులకు ట్యాబ్స్ అందజేసినట్లు తెలిపారు. స్మిత మాట్లాడుతూ విద్యార్థులకు అందించిన ట్యాబ్‌లలో 20 సబ్జెక్టులు ఉంటాయని తెలిపారు.

దేవర మనోజ్ ఖన్నాకు ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు



బాలానగర్: జేఎన్‌టీయూహెచ్‌కు సంబంధించిన స్వయం ప్రతిపత్తి కళాశాల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థి దేవర మనోజ్ ఖన్నాకు ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు లభించింది. ఈ సందర్భంగా మంగళవారం వైస్‌చాన్సలర్ డా.కట్టా నర్సింహారెడ్డి విద్యార్థిని అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సేవాభావం అలవాటు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ డా.మంజూరు హుసేన్, మల్లారెడ్డి కళాశాల ప్రొఫెసర్లు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. ఎల్ సైదా నాయక్ జాతీయ అవార్డు పొందిన విద్యార్థికి అభినందనలు తెలిపారు.

విద్యాసంస్థలలో స్వచ్ఛభారత్

హఫీజ్‌పేట్ : మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతిని పురస్కరించుకొని చందానగర్ మహిళ దక్షత సమితి విద్యాసంస్థలు సుమన్ జూనియర్, ఒకేషనల్ కళాశాల, బన్సీలాల్ మలానీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, వి.డి.బజాజ్ డిగ్రీ కళాశాలలో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమెన్ ఎఫిషియెన్సీ కమిటి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్, ఇంటర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రమాకుమారి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుశీలా పాటిల్, ఉపాధ్యాయులు, కళాశాల విద్యార్థులు కలిసి హాస్టల్ పరిసరాలను శుభ్రం చేశారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యమన్నారు.

శివశంకర్‌నగర్‌లో యూజీడీ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్

బాలానగర్: ప్రజలకు మెరుగైన వసతుల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఫతేనగర్ కార్పొరేటర్ సతీష్‌గౌడ్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని శివశంకర్‌నగర్‌లో రూ.20లక్షలతో చేపట్టిన యూజీడీ పనులను వాటర్‌వర్క్స్ డీజీఎం శంషీర్‌తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మౌలిక వసతులతో పాటు సౌకర్యవంతమైన డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల కల్పన దిశగా విస్తృతంగా పనులను చేపడుతున్నామన్నారు. పనుల్లో నాణ్యతా లోపించకుండా పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంచి భిక్షపతి, బాలకృష్ణ, శ్రీనివాస్, రవీందర్‌గౌడ్, సాయినాథ్‌గౌడ్, భాగయ్య, లతీఫ్, సురేందర్ నాయుడు, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీకాలనీలో జరిగే ప్రగతి నివేదన సభలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, అధికారులు

రేపు ప్రగతి నివేదన సభ

- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న మంత్రి కేటీఆర్
- సభా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణారావు
- సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే వినతి

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు 45 రోజుల పాదయాత్ర ముగించుకున్న సందర్భంగా కేపీహెచ్‌బీకాలనీలో నిర్వహించనున్న ప్రగతి నివేదన సభకు ముఖ్యఅతిథిగా మంత్రి కేటీఆర్ విచ్చేయనున్నారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. 5వ తేదీ సాయంత్రం 4గంటలకు ఫోరమ్‌మాల్ వద్ద సభాస్థలిని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 40 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను శంకుస్థాపన చేస్తారన్నారు. అనంతరం ప్రగతి నివేదన సభలో పాల్గొంటారని వివరించారు. తెలంగాణ ఏర్పాటయ్యాక రూ.వేల కోట్లతో కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. 15వేల మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్, 45 వేల మంది లబ్ధిదారులకు ఆసరా పెన్షన్లు, అర్హులైన వారికి విడతల వారీగా డబుల్ బెడ్ రూమ్‌లు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. 5వ తేదీన జరిగే ఈ సభకు నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, తదితరులు పాల్గొన్నారు.





సభాస్థలి వద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ కాలనీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ఓపెన్ జిమ్‌ల ప్రారంభోత్సవానికి వస్తున్నట్లు కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు.

- ◆ ఉదయం 9 గంటలకు 4వ ఫేజ్ సీసీఎస్ పోలీస్‌స్టేషన్ ఎదురుగా పార్కులు ఓపెన్ జిమ్ ప్రారంభం
- ◆ ఉదయం 9.15 గంటలకు 4వ ఫేజ్ ఎంఐజీ 24 రేషన్ షాపు దగ్గర నూతన సిమెంట్ రోడ్డు
- ◆ ఉదయం 0.30 గంటలకు 3వ ఫేజు ఎల్ఐజీ 116 పార్కు వద్ద ఓపెన్‌జిమ్ ప్రారంభం
- ◆ ఉదయం 9.45 గంటలకు 3వ ఫేజ్ ఎల్ఐజీ 79 వద్ద రమ్యా గ్రౌండ్ వద్ద నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణం
- ◆ ఉదయం 10 గంటలకు 6వ ఫేజు మహాత్మా గాంధీ పార్కులో ఓపెన్ జిమ్ ప్రారంభం
- ◆ ఉదయం 10.30 గంటలకు శిల్పా వాటర్ ట్యాంక్ పార్కులో నిర్మించిన ఓపెన్ జిమ్ ప్రారంభం
- ◆ ఉదయం 10.45 గంటలరే 9వ ఫేజు హెచ్ఐజీ పార్కులో ఓపెన్ జిమ్ ప్రారంభం
- ◆ ఉదయం 10.55 గంటలకు 9వ ఫేజ్ విజయ రామారావు పార్కులో ఓపెన్‌జిమ్‌ను ప్రారంభిస్తారని తెలిలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు.

శేరిలింగంపల్లిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నాం



ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో చేపట్టబోయే రూ.2.30కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో శేరిలింగంపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నానని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలకు పెద్ద పీట వేస్తున్నామన్నారు. పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అదే విధంగా ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు లేకుండా ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన రవాణా సౌకర్యం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, నార్నే శ్రీనివారావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు అరికట్టడంలో సీసీ కెమెరాలు దోహదం





వెంకటేశ్వరనగర్‌లో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

వివేకానందనగర్, వెంకటేశ్వరనగర్‌లోని 33, 34 బ్లాక్‌లో సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.9లక్షల ఎమ్మెల్యే గాంధీ సీడీపీ నిధులతో 70 కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటిని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, సీఐ క్రాంతికుమార్, కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. కాలనీల్లో నేరాలు అరికట్టడానికి సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతగానో తోడ్పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, పెద్ద భాస్కర్‌రావు, హరినాథ్, ఆంజనేయులు, లక్ష్మీనర్సయ్య, చంద్రమోహన్ సాగర్, శ్రావణిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.